RNI.NO.APTEL/2023/87681




# పబ్లిక్ రూల్

తెలుగు వార్తా దినపత్రిక



అనకాపల్లి | సంపుటి 02 | సంచిక 253 | 05 ఫిబ్రవరి 2025 | వెల -1 | పేజీలు -8

# ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధం

**ఫిబ్రవరి 5న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు**

**మొత్తం 70 స్థానాలకు ఒకే విడతలో పోలింగ్**

**ఫిబ్రవరి 8న ఓట్ల లెక్కింపు**

ఢిల్లీ

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు బుధవారం నాడు జరగనున్నాయి. అందుకు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. ఢిల్లీలోని 70 అసెంబ్లీ 2



## పీఏసీ ఛైర్మన్‌గా పులవర్తి రామాంజనేయులు

**ఫైనాన్షియల్ కమిటీలకు ఛైర్మన్లు నియామకం**

**ఛైర్మన్లను అధికారికంగా ప్రకటిస్తూ నోటిఫికేషన్ జారీ చేసిన స్పీకర్**

**పీఏసీ, పీయూసీ, అంచనాల కమిటీల ఛైర్మన్లను నియమిస్తూ నోటిఫికేషన్**

అమరావతి

ఏపీ శాసన వ్యవస్థలో ఫైనాన్షియల్ కమిటీలను నియమిస్తూ నోటిఫికేషన్ జారీ చేశారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ, అంచనాల కమిటీల ఛైర్మన్?లను అధికారికంగా ప్రకటిస్తూ నోటిఫికేషన్ ఇచ్చారు. ప్రజాపద్దుల సంఘంఛైర్మన్?గా పులవర్తి రామాంజనేయులు, పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్ కమిటీ ఛైర్మన్?గా కూన రవికుమార్, అంచనాల కమిటీ ఛైర్మన్?గా వేగుళ్ల జోగేశ్వరావు నియామకాన్ని ఆమోదిస్తూ నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. మూడు ఫైనాన్షియల్ కమిటీలకు ఛైర్మన్?లను నియమిస్తూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు నోటిఫికేషన్ జారీ చేశారు. ఫైనాన్షియల్ కమిటీల నియామకం పూర్తైనట్లు స్పీకర్ కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. ఒక్కో కమిటీలో 9 మంది ఎమ్మెల్యేలను, ముగ్గురు ఎమ్మెల్సీల చొప్పున మొత్తం 12 మందిని ఎన్నిక ప్రక్రియ ద్వారా ఎంపిక చేశారు..ఇక ఓ వైపు దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని లోక్?సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తుంటే.. రిజర్వేషన్ల రద్దుకు కుట్ర అంటూ బీజేపీ తప్పు దారి పట్టించే ప్రయత్నం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ ఉ

## ఆ ఉచ్చులో పడకండి.. సీఎం చంద్రబాబుకు కీలక సూచన

**పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల డిమాండ్**




విజయవాడ, :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కుల గణన సర్వే చేపట్టాలని కూటమి ప్రభుత్వాన్ని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ఐదున్నర కోట్ల రాష్ట్ర జనాభాలో వెనుకబడిన వర్గాల వారి సంఖ్య ఎంతో తేల్చాలంటూ ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆమె సూచించారు. మంగళవారం విజయవాడలో ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల విలేకర్లతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఐదున్నర కోట్ల జనాభాలో వెనుకబడిన వర్గాల వారి సంఖ్య ఎంతో తేల్చాలన్నారు. అలాగే కుల వివక్షకు గురవుతున్న బలహీన వర్గాల ప్రజలు ఎంత మంది ఉన్నారో లెక్కలు తీయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మనమెంతో మనకంతా అన్నట్లుగా.. రాజకీయ, సామాజిక, విద్యా, ఉద్యోగాలలో వారి వాటా వారికి దక్కాల్సి ఉందని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల అభిప్రాయపడ్డారు. జనాభా ప్రాతిపదికన న్యాయంగా రిజర్వేషన్లు అమలు కావాల్సి ఉందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఎన్నికల ముందు కులగణన చేపట్టినా.. బీజేపీ దత్తపుత్రుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్.. ఆ సర్వే వివరాలు తొక్కిపెట్టారని వైఎస్ షర్మిల వ్యంగ్యంగా అన్నారు. ఆ వివరాలు బయటకు రాకుండా జాగ్రత్త పడ్డారంటూ మాజీ సీఎం వైఎస్ జగన్?పై మండిపడ్డారు.

బీజేపీ డైరెక్షన్?లోనే సర్వే రిపోర్టు బయటకు 2

# వైసీపీ కీలక నేతలతో భేటీ అయిన జగన్



**తాడేపల్లిలోని పార్టీ కార్యాలయంలో కొనసాగుతున్న భేటీ**

**విజయసాయి అంశం కూడా చర్చకు వచ్చే అవకాశం**

**బెంగళూరు నుంచి తాడేపల్లికి వచ్చిన జగన్**

తాడేపల్లి

తాడేపల్లిలోని వైసీపీ కార్యాలయంలో పార్టీ కీలక నేతలతో ఆ పార్టీ అధినేత జగన్ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో బొత్స సత్యనారాయణ, సజ్జల రామకృష్ణారెడ్డి, కురసాల కన్నబాబు, కారుమూరి నాగేశ్వరరావు, తోట త్రిమూర్తులు సహా పలువురు కీలక నేతలు హాజరయ్యారు.

ఈ సమావేశంలో... పలు చోట్ల డిప్యూటీ మేయర్, మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలు జరుగుతున్న తీరుపై వీరు చర్చిస్తున్నట్లు సమాచారం. కార్యకర్తలతో జగనన్న కార్యక్రమంపై కూడా చర్చించే అవకాశం ఉంది. త్వరలో జరగనున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు హాజరయ్యే అంశంపై కూడా చర్చించనున్నట్లు తెలుస్తోంది. పార్టీకి, రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన విజయసాయిరెడ్డి గురించి కూడా చర్చించే అవకాశం ఉంది.

ఇటీవలే జగన్ లండన్ పర్యటన ముగించుకుని బెంగళూరుకు చేరుకున్నారు. నిన్న సాయంత్రం బెంగళూరు నుంచి ఏపీకి వచ్చారు. గన్నవరం ఎయిర్ పోర్టులో ఆయనకు పార్టీ నేతలు స్వాగతం పలికారు.

## సమగ్ర కులగణన, ఎస్సీ వర్గీకరణ నివేదికలకు తెలంగాణ కేబినెట్ ఆమోదం

**రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ భేటీ**

**అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదం తెలుపనున్న సభ**

తెలంగాణ

కులగణన, ఎస్సీ వర్గీకరణకు తెలంగాణ నుంచి రోడ్ మ్యాప్ ఇస్తున్నామన్న రేవంత్ రెడ్డి

సమగ్ర కులగణన, ఎస్సీ వర్గీకరణ నివేదికలకు తెలంగాణ మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన అసెంబ్లీ హాలులో 2




# సీఎం చంద్రబాబుకు తిరుగులేదు..

**అన్ని కార్యక్రమాలు విజయవంతం అవుతాయి: మాడుగుల నాగఫణి శర్మ**

**ఇటీవల మాడుగుల నాగఫణిశర్మకు పద్మశ్రీ పురస్కారం**

**నేడు సచివాలయంలో చంద్రబాబును కలిసిన నాగఫణిశర్మ**

**చంద్రబాబుకు ఆశీర్వచనాలు పలికిన అవధాని**




అమరావతి

ప్రముఖ అవధాని, సరస్వతీ ఉపాసకులు మాడుగుల నాగఫణి శర్మ 'పద్మశ్రీ' పురస్కారం పొందిన సందర్భంగా రాష్ట్ర సచివాలయంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. చంద్రబాబుకు ఆశీర్వచనాలు పలికారు. ఈ సందర్భంగా నాగఫణి శర్మ మాట్లాడుతూ... చంద్రబాబు కీర్తి మరింత ఇనుమడిస్తుందని, ఆయన పాలనలో రాష్ట్రం సుభిక్షం అవుతుందని చెప్పారు. ప్రజల కోసం చేపట్టిన కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇస్తాయని... ఆయన ఆలోచనలన్నీ కార్యరూపం దాల్చుతాయని అన్నారు.

అమరావతి రాజధాని పూర్తై ప్రపంచంలో మేటి నగరం అవుతుందని, పోలవరం సహా అన్ని ప్రాజెక్టులు పూర్తై ప్రజలకు మేలు జరుగుతుందని నాగఫణి శర్మ అన్నారు. ముఖ్యమంత్రిని ఈ మేరకు ఆయన ఆశీర్వదించారు. 2

## తిరుపతి డిప్యూటీ మేయర్ పదవి టీడీపీ కైవసం

**తిరుపతి డిప్యూటీ స్పీకర్ గా మునిక్రిష్ణ**

**26 ఓట్లతో మ్యాజిక్ ఫిగర్ అందుకున్న మునిక్రిష్ణ**

**వైసీపీ అభ్యర్థి భాస్కర్ రెడ్డికి 21 ఓట్లు**

తిరుపతి

తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పదవిని టీడీపీ కైవసం చేసుకుంది. డిప్యూటీ మేయర్ గా అభ్యర్థి మునికృష్ణ ఎన్నికయ్యారు. మున్సిపల్ కార్పొరేషన్ లో మొత్తం 50 మంది కార్పొరేటర్లకు గాను ప్రస్తుతం 47 మంది ఉన్నారు. తిరుపతి వైసీపీ ఎంపీ గురుమూర్తి, జనసేన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఉన్నారు. మొత్తం 50 మంది సభ్యులకు గాను మునికృష్ణకు 26 మంది ఓటు వేశారు. వైసీపీ అభ్యర్థి భాస్కర్ రెడ్డికి 21 మంది మద్దతుగా నిలిచారు. దీంతో మునికృష్ణ గెలిచినట్టు అధికారులు ప్రకటించారు.

# ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధం

స్థానాలకు ఫిబ్రవరి 5న ఒకే విడతలో పోలింగ్ జరగనుంది. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కానుంది. సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. పోలింగ్ ముగిసే సమయానికి క్యూ లైన్లలో ఉన్నవారికి ఓటేసే అవకాశం కల్పిస్తారు. రేపు సాయంత్రం 6.30 గంటల తర్వాత ఎగ్జిట్ పోల్స్ సందడి చేయనున్నాయి. ఢిల్లీలో 1.56 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. మొత్తం 699 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఈసారి అధికార ఆప్, బీజేపీ, కాంగ్రెస్ మధ్య త్రిముఖ పోరు హోరాహోరీగా సాగనుంది. ఫిబ్రవరి 8న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

## ఆ ఉచ్చులో పడకండి.. సీఎం చంద్రబాబుకు కీలక సూచన -పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల డిమాండ్

పొక్కకుండా కుట్ర చేశారంటూ వైఎస్ జగన్?పై నిప్పులు చెరిగారుగతంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ.. దేశవ్యాప్తంగా జోడో యాత్ర చేశారు. ఈ సందర్భంగా దేశంలో కుల గణన జరగాలని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే.. కుల గణన సర్వే చేపడతామని ఆయన ప్రకటించారు. అలాగే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరింది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది జనవరిలో తెలంగాణ వ్యాప్తంగా కుల గణన సర్వే చేపట్టారు. ఆ సర్వే వివరాలను ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. అదే విధంగా ఆంధ్రప్రదేశ్?లో సైతం కుల గణన సర్వే నిర్వహించాలని చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వాన్ని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు.

## సమగ్ర కులగణన, ఎస్సీ వర్గీకరణ నివేదికలకు తెలంగాణ కేబినెట్ ఆమోదం

సుమారు రెండు గంటల పాటు కేబినెట్ సమావేశం జరిగింది. మంత్రివర్గం ఆమోదం తెలిపిన నివేదికలను అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదం తెలుపనున్నారు.

ఈ కేబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, దేశంలోనే మొదటిసారిగా కులగణన చేపట్టి తెలంగాణ రాష్ట్రం చరిత్ర సృష్టించిందని అన్నారు. పకడ్బందీగా సర్వే నిర్వహించి సమాచారం సేకరించామని తెలిపారు. కులగణన, ఎస్సీ వర్గీకరణ విషయాల్లో తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు మార్గనిర్దేశనం చేస్తుందని ఆయన అన్నారు.

దీనితో, కులగణనపై ప్రధానమంత్రిపై ఒత్తిడి పెరుగుతుందని ఆయన అన్నారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పుతో పాటు మంత్రివర్గ ఉపసంఘం, ఏకసభ్య కమిషన్ సిఫార్సుల ప్రకారం ప్రభుత్వం ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ సభకు రావడం లేదని విమర్శించారు. ప్రజా సమస్యలపై ప్రతిపక్షానికి చిత్తశుద్ధి లేదని ఆయన అన్నారు.

## సీఎం చంద్రబాబుకు తిరుగులేదు..

'పద్మశ్రీ' వచ్చిన సందర్భంగా నాగఫణి శర్మను అమరావతికి ఆహ్వానించిన సీఎం చంద్రబాబు... ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా నాగఫణి శర్మ మాట్లాడుతూ... దేశంలో సీఎం చంద్రబాబు వంటి ముందు చూపు ఉన్న నేత మరొకరు లేరని అన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాలను ప్రోత్సహించడంలో ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు తీసుకున్న చర్యలను ఆయన కొనియాడారు.

చంద్రబాబు విజన్ వల్లనే హైదరాబాద్‌కు ఐటీ వచ్చిందని... ఆయన ముందు చూపు లక్షల మంది జీవితాల్లో వెలుగులు తెచ్చిందని అన్నారు. రాళ్లు, రప్పలతో నిండిన మాదాపూర్ ప్రాంతం భవిష్యత్‌లో ఎలా ఉండబోతుందో చంద్రబాబు 30 ఏళ్ల క్రితమే ఊహించారని నాగఫణి శర్మ అన్నారు. ఐటీ కంపెనీలతో ఆ ప్రాంత రూపురేఖలు మారిపోతాయని చంద్రబాబు చెప్పారని గుర్తుచేశారు.

ఈ ప్రాంతం అంతా ఐటీ కంపెనీలతో, ఐటీ ఉద్యోగులతో నిండిపోతుంది... దేశ, విదేశాలకు చెందిన ప్రజలు ఇక్కడికి వచ్చి పనిచేస్తారు... అలాంటి ఈ ప్రాంతంలో మన సంస్కృతి, సాంప్రదాయాలు వెల్లివిరియాలి... అవధాన ప్రక్రియ బతకాలి... ప్రజలందరికీ మన కీర్తి, మన భాష, మన ఆచారాలు తెలియాలని చంద్రబాబు ఆనాడే మాకు అవధాన సరస్వతీ పీఠం ఏర్పాటుకు స్థలం మంజూరు చేశారు అని నాగఫణి శర్మ వివరించారు.

పెద్ద పెద్ద ఐటీ సంస్థల మధ్యలో మన తెలుగు సంస్కృతి ఉండాలని ఆయన చేసిన ఆలోచన వల్లనే నాడు అక్కడ అవధాన సరస్వతీ పీఠం ఏర్పాటు చేసినట్లు నాగఫణి శర్మ వెల్లడించారు

## దొంగతనం కేసులో ఇద్దరు దొంగలు అరెస్ట్ - 40 లక్షల సొమ్ము స్వాధీనం

అమలాపురం




రాజోలు దొంగతనం కేసులో ఇద్దరు దొంగలను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 65 సవర్ల బంగారం ఆభరణాలను మరియు 6 కేజీ ల వెండి వస్తువులు సుమారు నలభై లక్షల రూపాయల సొత్తును స్వాదీనం చేసుకొన్నట్లు పోలీసులు తెలిపారు.డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఐపిఎస్ ఆదేశాలు మేరకు జిల్లా అదనపు ఎస్పి ఎవిఆర్పిబి ప్రసాద్ పర్యవేక్షణలో కొత్తపేట డిఎస్పీ ఎస్. మురళీ మోహన్ ఆద్వర్యంలో రాజోలు సిఐ టి.వి.నరేష్ కుమార్, రాజోలు ఎస్సై బి.రాజేష్ కుమార్ మరియు వారి సిబ్బంది కలిసి రాజోలు పోలీస్ స్టేషన్ క్రైం నెం.45/2025 దొంగతనం కేసులో ఇద్దరు ముద్దాయిలను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి దాదాపు 65 సవర్ల బంగారం ఆభరణాలను మరియు 6 కేజీ ల వెండి వస్తువులు సుమారు నలభై లక్షల రూపాయల సొత్తును స్వాదీనం చేసుకోవడం జరిగింది.ఈ దొంగతనం కేసును ఛేదించదంలో కృషి చేసిన కొత్తపేట డీఎస్పీ ఆద్వర్యంలో రాజోలు సిఐ, ఎస్సై వారి సిబ్బందిని మరియు జిల్లా క్లూస్ టీమ్ సిబ్బందిని ఎస్పి కృష్ణారావు అభినందించారు.

# రైల్ భవన్ లో కేంద్ర రైల్వే, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కలిసిన విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్.

## రైల్వే బడ్జెట్ లో ఎపికి అత్యధికంగా కేటాయింపులు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపి కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను మంగళగిరి చేనేత శాలువాతో సత్కరించిన మంత్రి నారా లోకేష్.

ఢిల్లీ




ఆంధ్రప్రదేశ్ లో ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాల అభివృద్ధి కి తీసుకుంటున్న చర్యలు, నూతనంగా తీసుకొచ్చిన పాలసీల గురించి కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు వివరించిన లోకేష్.

ఆంధ్రప్రదేశ్ కు ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో పెట్టుబడులు ఆకర్షించేందుకు ఈజ్ ఆఫ్ డూయింగ్..అనుమతులు త్వరిత గతిన ఇవ్వడం మాత్రమే కాకుండా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్.. ప్రాజెక్టులు త్వరితగతిన ఏర్పాటు అయ్యే విధంగా అనేక చర్యలు తీసుకుంటున్నాం అని వివరించిన లోకేష్.

ఇటీవల కేంద్ర బడ్జెట్ లో ప్రకటించిన ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎడ్యుకేషన్ ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటు చేయాలని కోరిన లోకేష్.

ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ తో రాబోతున్న అవకాశాలు అందిపుచ్చుకోవడానికి ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉందని, దానికి అవసరమైన కేంద్ర ప్రభుత్వ సహకారం కావాలని కోరిన లోకేష్.

విశాఖపట్నం లో ఏర్పాటు చేయాలనుకుంటున్న డేటా సిటి ఏర్పాటు కు సహకరించాలని కోరిన లోకేష్. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ విప్లవంతో డేటా సిటీల ఏర్పాటు కు పెద్ద ఎత్తున డిమాండ్ రాబోతుంది. ఏఐ తో వస్తున్న అవకాశాలు అందిపుచ్చుకుంటూ డేటా సిటీల ఏర్పాటు అవసరమైన ప్రత్యేక పాలసీలు, సింగిల్ విండో పద్ధతిలో కేంద్రం నుండి ఇవ్వాల్సిన అనుమతులు సులభతరం చెయ్యాలని కోరిన లోకేష్. రాష్ట్రంలో ఎలక్ట్రానిక్స్ కంపెనీల ఏర్పాటు కు సహకారం అందించాలని కోరిన లోకేష్.

డేటా సిటి లు, ఎలక్ట్రానిక్స్ కంపెనీల ఏర్పాటు తో పెద్ద ఎత్తున ఆంధ్రప్రదేశ్ యువత కు ఉద్యోగ అవకాశాలు వస్తాయని దానికి మీ పూర్తి సహకారం కావాలని కోరిన లోకేష్.

2047 కి 30 ట్రిలియన్ డాలర్ కు దేశ ఆర్థిక వ్యవస్థ చేరాలి అనేది గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ గారి లక్ష్యం. కేంద్ర సహకారంతో ఏఐ విప్లవంతో రాబోతున్న అవకాశాలు అందిపుచ్చుకొని ఆంధ్రప్రదేశ్ వికసిత్ భారత్ లక్ష్యంతో భాగస్వామ్యం అవుతుంది అని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తో అన్న లోకేష్. ఐదేళ్ల లో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పెట్టుకొని అనేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం అని వివరించిన లోకేష్. మంగళగిరి లో ఎన్నో ఏళ్లుగా 800 నిరుపేద కుటుంబాలు నిరుపయోగంగా ఉన్న రైల్వే భూముల్లో నివసిస్తున్నారు. మానవతా దృక్పథంతో ఆ భూములు రాష్ట్ర ప్రభుత్వానికి కేటాయించాలని తద్వారా ఆ కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం శాశ్వత ఇళ్ల పట్టాలు అందజేస్తుందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కోరిన లోకేష్. లోకేష్ అభ్యర్థనల పట్ల సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్. అన్ని పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీ.

## సమిష్టి పోరాటంతోనే క్యాన్సర్ నియంత్రణ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టీకరణ

తిరుపతి

ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ సమిష్టి పోరాటంతోనే క్యాన్సర్ మహమ్మారిని నియంత్రించడం సాధ్యమవుతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. తిరుపతిలో మంగళవారం మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం క్యాన్సర్ వ్యాధి ప్రపంచంలోని అన్ని దేశాలకూ పెను సవాలుగా మారిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా సంభవిస్తున్న మరణాలలో 17.5 శాతం మేర కేవలం క్యాన్సర్ వ్యాధి కారణంగానే సంభవిస్తున్నాయని ఆయన వివరించారు. ఆంధ్రప్రదేశ్ లో 9.93శాతం మేర క్యాన్సర్ మరణాలు నమోదవుతున్నాయన్నారు. క్యాన్సర్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన లేకపోవటం, నివారణ చర్యలు చేపట్టకపోవటం, ముందస్తు పరీక్షలు నిర్వహించకపోవటం, తద్వారా సరైన చికిత్స అందకపోవటం ఇందుకు కారణాలుగా భావిస్తున్నామని ఆయన చెప్పారు. వ్యాధిపై అవగహన లేని కారణంగా ప్రజలు ఆర్థికంగా చితికిపోయి ప్రాణాలు పోగొట్టుకునే పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. అయితే క్యాన్సర్ వ్యాధి సోకిన వారిలో 65 శాతానికిపైగా సరైన చికిత్స ద్వారా వ్యాధిని తగ్గించుకుని పునర్జీవనం పొందుతున్నారన్న విషయాన్ని అందరూ గుర్తించాల్సిన అవసరం వుందన్నారు. జన్యుపరమైన క్యాన్సర్ కు తప్ప, ఇతర రకాలైన క్యాన్సర్ వ్యాధులన్నింటికి ప్రస్తుతం చికిత్స అందుబాటులో వుందన్నారు. ఈ అంశాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించి క్యాన్సర్ మరణాలను తగ్గించే లక్ష్యంతో ఏటా ఫిబ్రవరి 4వ తేదీన ప్రపంచ క్యాన్సర్ దినంగా పాటిస్తున్నామని మంత్రి వివరించారు. క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందస్తు వైద్య పరీక్షలను పెద్దయెత్తున నిర్వహిస్తున్నాయని ఆయన చెప్పారు. గత నవంబర్ 14 నుండి రాష్ట్ర వ్యాప్తంగా 4 కోట్ల మందికి పైగా ప్రజలకు క్యాన్సర్ ప్రాథమిక స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రధానంగా ఓరల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ వ్యాధులకు ప్రస్తుతం ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు. దానికి అనుగుణంగా 1500 బృందాలను నియమించామన్నారు. ఇందులో 155 మంది సూపర్ స్పెషలిస్టులు, 238 మంది స్పెషలిస్టులను, 4 వేల మంది ఎఎన్ఎంలు, 4 వేల మంది వైద్యాధికారులు, 18 వేల మంది ఆరోగ్య కార్యకర్తలను బృందాలుగా ఏర్పాటు చేశామని తెలిపారు. వీరి ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో వున్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో ఉచిత క్యాన్సర్ ప్రాథమిక పరీక్షలు నిర్వహిస్తున్నామని వివరించారు. ఇప్పటి వరకూ 71 లక్షల మందికి పైగా ప్రజలకు ప్రాథమిక క్యాన్సర్ పరీక్షలు నిర్వహించగా ఇందులో 66 వేల మంది అనుమానితులుగా తేలారన్నారు. వీరిని బోధనా ఆస్పత్రులకు చెందిన ప్రివెంటివ్ అంకాలజీ యూనిట్లకు రిఫర్ చేశామని తెలిపారు. అక్కడ వారికి వ్యాధి సోకిందా లేదా అన్న విషయాన్ని వైద్య పరీక్షల ద్వారా నిర్ధారిస్తారన్నారు. దీనికోసం ప్రతి ఆస్పత్రిలో ప్రతి మంగళవారం, గురువారంలలో గ్రీన్ ఛానల్ ను ఏర్పాటు చేసి రద్దీని తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. అయితే వ్యాధిపై అవగాహన లేకపోవటం వల్ల ప్రజలు అనేక ప్రాంతాల్లో ఈ పరీక్షలకు ముందుకు రావటం లేదని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి మహిళా రొమ్ము క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలని, అదే విధంగా 30 ఏళ్ళు దాటిన ప్రతి మహిళా సర్వైకల్ క్యాన్సర్ పరీక్షలు చేసుకోవాల్సిన అవసరం వుందని ఆయన సూచించారు. మహిళలు మొహమాట పడకుండా హెల్త్ వర్కర్లు వచ్చినపుడు వైద్య పరీక్షలు నిర్వహించేందుకు వారికి సహకరించాలని కోరారు. తద్వారా వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి వారి ప్రాణాలను కాపాడేందుకు అవకాశం వుంటుందన్నారు. సమిష్టిగా పోరాటం చేసి కరోనా వ్యాధిని ఏ విధంగా నియంత్రించామో అదే విధంగా ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, సెలబ్రిటీలు, మీడియా సమిష్టిగా క్రుషి చేసి క్యాన్సర్ వ్యాధి నియంత్రణకు ప్రభుత్వానికి సహకరించాలన్నారు. క్యాన్సర్ వ్యాధిని జయించిన సినీ నటి గౌతమి ఈ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సహకరిస్తానని ప్రభుత్వానికి చెప్పారని, ఇందుకు ఆమెకు తాను ధన్యవాదాలు తెలియచేస్తున్నానని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు. జీవనశైలి, ఆహారపుటలవాట్లలో మార్పుల ద్వారా క్యాన్సర్ వ్యాధిని మనం నియంత్రించుకోవచ్చని ఆయన తెలిపారు. రాబోయే మూడేళ్ల కాలంలో ప్రతి జిల్లాలోనూ కేంద్ర ప్రభుత్వ సహకారం తో క్యాన్సర్ డే కేర్ సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. క్యాన్సర్ నివారణ కు ప్రభుత్వం చేస్తున్న క్రుషిలో ప్రజలు కూడా భాగస్వాములు కావాల్సిన అవసరం వుందని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు.

# మార్చి 31 నాటికి ఇల్లు పూర్తయ్యేలా అవగాహన కల్పించాలి..... ఎంపీడీవో కొంకి అప్పారావు

మాడుగుల ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



గత ప్రభుత్వంలో లబ్ధిదారులకు అందించిన ఇళ్ల స్థలాలలో త్వరితగతిన పనులు పూర్తి చేసే విధంగా అవగాహన కల్పించాలని ఎంపీడీవో కొంకి అప్పారావు అన్నారు.మంగళవారం సాయంత్రం మండల పరిషత్ కార్యాలయంలో హౌసింగ్ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చాలామంది లబ్ధిదారులకి ఇళ్ల స్థలాలు కేటాయించిగా, ఆ స్థలాలలో నేటి వరకు చాలామంది ఇల్లు నిర్మాణం చేపట్టే దశ లేకపోయింది.కొన్ని గ్రామాల్లో అయితే పునాదులు,లింటల్ లెవెల్ లోనే పనులు వదిలేసారు. అయితే ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి అనుగుణంగా లబ్ధిదారులు ఇల్ల నిర్మాణం చేపట్టాల్సి ఉన్నప్పటికీ కొన్ని సమస్యల కారణంగా నిర్మాణాల నిర్మించుకోలేని కారణం నెలకొంది. ఈ మేరకు కూటమి ప్రభుత్వం జనవరి ఒకటో తేదీ నుండి, మార్చి 31వ తేదీ వరకు మూడు నెలల లబ్ధిదారులకు ఇచ్చిన ఇల్లు పూర్తి చేసుకోవాలని ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు.ఈ మేరకు గ్రామాల్లో ఉన్న పంచాయతీ కార్యదర్శులు,టెక్నికల్ అసిస్టెంట్లు లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణాలపై అవగాహన కల్పించాలని కోరారు. ఈనెల 25 తేదీ లోపు ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి పనులు ప్రారంభించే విధంగా చూడాలని అలాగే మార్చి 31 లోపు ఇల్లు నిర్మాణాలు పూర్తి కాకపోతే ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి లబ్ధిదారులు కట్టుబడి ఉండేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ నాయుడు,మండలంలో అన్ని సచివాలయాల పరిధిలో ఉన్న పంచాయతీ కార్యదర్శులు,ఇంజనీరింగ్ అసిస్టెంట్,హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.




# ఉపాధి హామీ పనులను సద్వినియోగపరచుకోండి.... ఎంపీడీవో కొంకి అప్పారావు.

మాడుగుల ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగపరచుకోవాలని ఎంపీడీవో కొంకి అప్పారావు అన్నారు. మంగళవారం మండలంలో వీరనారాయణం గ్రామంలో ఏపీఓ మురళీకృష్ణ ఆధ్వర్యంలో కూలీలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పనులకు జాబ్ కార్డ్ ఉన్న ప్రతి ఒక్కరూ విధిగా హాజరు కావాలని పేర్కొన్నారు.ఒక వ్యక్తి ఎంత మేర పని చేస్తే రోజుకు 300 రూపాయలు ఏ విధంగా వస్తుందో అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, టెక్నికల్ అసిస్టెంట్ ప్రజలు పాల్గొన్నారు.

# దొండ చంద్రమ్మ దొరకు ఘన నివాళులు....

మాడుగుల ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



మాడుగుల సమితి మొట్టమొదటి అధ్యక్షుడిగా పనిచేసి మండలాన్ని అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిన దొండా చంద్రమ్మ దొర వర్ధంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.చంద్రమ్మ దొర కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మండలంలో పలువురు ప్రముఖులు హాజరయ్యి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఎగరవేశారు.పలువురు ప్రముఖులు మాట్లాడుతూ మండలానికి మొట్టమొదటి సమితి అధ్యక్షుడిగా పనిచేసి మంచి గుర్తింపు పొందిన ఏకైక వ్యక్తి చంద్రమ్మ దొర అన్నారు. అనంతరం విద్యార్థులకు పెన్నులు,పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పుప్పాల అప్పలరాజు, దంగేటి సూర్యారావు, సయ్యపురెడ్డి నారాయణరావు, పాచిల రమణ, నాగేశ్వరరావు, తలారి రమేష్, చంద్రమ్మ దొర మనవులు

దొండా చంద్రశేఖర్, సతీష్, మురళి, ..చంద్రమ్మ దొర తదితరులు పాల్గొన్నారు.

# ఎం. కోడూరు మోదమ్మకు 20 వేలు విరాళం..

మాడుగుల ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



మండలంలోని ఎం.కోడూరు గ్రామ దేవత మోదకొండమ్మ అమ్మవారికి అనకాపల్లి గ్రామానికి చెందిన సేనాపతి మోదీనాయుడు కుమారుడు కొండలరావు, రమణమ్మ దంపతులు ఆలయ అభివృద్ధి నిమిత్తం 20 వేల రూపాయలు విరాళంను మంగళవారం ఆలయ కమిటీ చైర్మన్ గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావుకు అందించారు. ఈ కార్యక్రమంలో పడాల అప్పలనాయుడు, ముమ్మిన రమణ బాబు, గంజి రాజేష్ కుమార్, అప్పాన నాయుడు, కలిమి గోపాల్,పోతిన జగదీష్, జొన్నపల్లి నాగరాజు, సేనాపతి గణేష్, మజ్జి ఏసు, వప్పల అర్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన గుడివాడ అమర్నాథ్, కరణం ధర్మశ్రీ, బోడ్డేడ ప్రసాద్

తాడేపల్లి ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



04-02-2025 అనగా మంగళవారం ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రివర్యులు మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌ.శ్రీ.వైయస్ జగన్మోహన్ రెడ్డి ని తాడేపల్లి క్యాంప్ ఆఫీసులో కలిసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్,మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, కరణం ధర్మశ్రీ, బొదేపు గోవింద్ లతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా అనకాపల్లి నియోజకవర్గంలో పార్టీ బలోపేతంపై వీరు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితో చర్చించారు

# గంజాయి కేసులో పరారీలో ఉన్న నిందితుడు అరెస్ట్



అనకాపల్లి పట్టణ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

అనకాపల్లి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంతకుముందు పట్టుబడిన గంజాయి కేసులో నలుగురు ముద్దాయిలను అరెస్టు చేయడం జరిగింది.ఐదో ముద్దాయి మొల్లి నాయుడు పరారీ లో ఉన్నాడు. అనకాపల్లి పట్టణ ఎస్సై ఈశ్వర రావు వచ్చిన సమాచారం మేరకు ముల్లి నాయుడుని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి రిమాండ్ విధించారు.పట్టుబడిన ని0దితుడు అనకాపల్లి మండలం కోండ్రం గ్రామానికి చెందిన మోల్లి నాయుడు. అనకాపల్లి నుంచి కూండ్రం వెళ్తుండగా మొల్లి నాయుడుని పట్టుకొని అరెస్టు చేసి రిమాండ్ తరలించారని ఎస్సై ఈశ్వర రావు తెలిపారు

# అక్కినేని అఖిల్ శుభ కార్య వేడుకల్లో పాల్గొన్న ఎంపీ సీఎం రమేష్




హైదరాబాద్( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)

కింగ్ అక్కినేని నాగార్జున తనయుడు అక్కినేని అఖిల్ పసుపు ముహూర్తం కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ పాల్గొన్నారు. కింగ్ అక్కినేని నాగార్జున గారి స్వగృహంలో కొణిదెల చిరంజీవి, దగ్గుపాటి వెంకటేష్, అనకాపల్లి జిల్లా పార్లమెంట్ సభ్యులు సిఎం రమేష్ లతో పసుమూర్తం కార్యక్రమంలో పాల్గొన్నారు

# ప్రాథమిక దశలో చికిత్సతో కేన్సర్ నివారణ : సూర్య గ్లోబల్ డా.వీర్రాజు.

కాకినాడ,( పబ్లిక్ రూల్ ప్రతినిధి) మారుతున్న జీవన విధానం, ఆహారపు అలవాట్లతో కేన్సర్ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని,కేన్సర్ ను ప్రాథమిక దశలో గుర్తించి తగిన చికిత్స పొందితే నివారణ సాధ్యమని సూర్య గ్లోబల్, టీమ్






హాస్పిటల్స్ వ్యవస్థాపకులు డా.బీహెచ్ పీఎస్. వీర్రాజు పేర్కొన్నారు. ప్రపంచ కేన్సర్ దినోత్సవం సందర్భంగా మాధవపట్నం రైల్వే గేటు వద్ద నున్న సూర్య గ్లోబల్ హాస్పిటల్ వద్ద అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా డా.వీర్రాజు మాట్లాడుతూ కేన్సర్ వ్యాధి పట్ల ఆందోళన వద్దని, అవగాహనతో నివరించవచ్చని అన్నారు.ప్రాథమిక దశలో గుర్తించి చికిత్స పొందితే 99శాతం నివారణ సాధ్యమన్నారు. ముఖ్యంగా మహిళల్లో కేన్సర్ కేసులు అధికంగా నమోదవుతున్నాయన్నారు. కేన్సర్ కు తమ సూర్య గ్లోబల్ హాస్పిటల్ లో అత్యాధునిక సాంకేతికతతో చికిత్సలు అందిస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో డైరెక్టర్ డా.కరుణ,రాజా, ఏవో తిరుపతి రావు, వైద్యులు, పిఎంపి అసోసియేషన్ ప్రతినిధులు, నర్సింగ్ కాలేజి ప్రతినిధులు, విద్యార్థులు, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు

కాకినాడ,( పబ్లిక్ రూల్ ప్రతినిధి) మద్యం సేవించి వాహనాలు నడపడం వలన అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని కాకినాడ సీనియర్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మురళీకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం కాకినాడ అంబేద్కర్ భవన్లో ఆటో డ్రైవర్లకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం




నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మురళీకృష్ణ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ఆటో డ్రైవర్లు ప్రమాదాలకు గురి కావద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో డిటిసి ఆర్టీవో, రోడ్ సేఫ్టీ నెంబర్ బోడపాటి కాంతాం, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు

# పిడిఎస్ రైస్ బహిరంగ వేలం...

భీమవరం:: ( పబ్లిక్ రూల్ ప్రతినిధి) జిల్లాలో నిల్వ ఉన్న 48.330 మెట్రిక్ టన్నుల పిడిఎస్ రైస్ ను ఫిబ్రవరి 6న బహిరంగ వేలం వేయనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.వివిధ 6A కేసులలో సీజ్ చేయబడిన 48.330 మెట్రిక్ టన్నుల పిడిఎస్ రైస్ (ప్రజా పంపిణీ బియ్యాన్ని) జిల్లాలోని ఉండి యం.యల్.యస్ పాయింట్ నందు నిల్వ చేయడం జరిగిందన్నారు. విచారణ అనంతరం 6A కేసులు ముగియడంతో సీజ్ చేయబడిన ప్రజా పంపిణీ బియ్యాన్ని కిలో ఒక్కింటికి



రూ.20/- చొప్పున ధర నిర్ణయించి బహిరంగ వేలం ద్వారా అమ్మకానికి ఉంచడం జరిగిందని తెలిపారు. ఫిబ్రవరి 6వ తేదీ ఉదయం 11.00 గంటలకు ఉండి ఎం ఎల్ ఎస్ పాయింట్ వద్ద బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి కలిగిన వ్యాపారస్తులు జీఎస్టీ లైసెన్స్ కలిగి ముందుగా రూ.5,000/- ధరావత్తు సొమ్మును చెల్లించాల్సి ఉంటుందన్నారు. వేలంలో హెచ్చు పాటదారునికి సరుకును అప్పగించడం జరుగుతుందన్నారు. వేలం పాట వాయిదా వేయుట, నిలుపుదల చేయుట, పూర్తిగా రద్దు చేయుటకు జిల్లా యంత్రాంగానికి అధికారాలు ఉన్నాయని ఆ ప్రకటనలో జిల్లా జాయింట్ కలెక్టర్ తెలిపారు.

# ఉత్సవాలకు వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలి

## ఆర్ డి ఓ.అచ్యుత అంబరీష్

కైకలూరు( పబ్లిక్ రూల్ ప్రతినిధి) కొల్లేటికోటలో వేంచేసియున్న శ్రీ పెద్దింటి అమ్మవారి జాతర మహోత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడవలసిన బాధ్యత అన్ని శాఖలపై ఉందని ఆర్డిఓ డాక్టర్ అచ్యుత అంబరీష్ ఎంబీబీఎస్ అన్నారు. మంగళవారం కైకలూరు తాహసిల్దార్ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశ కార్యక్రమం ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అచ్యుత అంబరీష్ మాట్లాడుతూ మార్చి నెల ఒకటవ తేదీ నుండి 13వ తేదీ వరకు శ్రీ పెద్దింటి అమ్మవారి జాతర మహోత్సవములు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఉత్సవాలు నిర్వహణపై అన్ని శాఖల అధికారులతో



కైకలూరు తాహసిల్దార్ కార్యాలయం నందు సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అచ్యుత అంబరీష్ మాట్లాడుతూ సర్కార్ కాలువపై వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలని భక్తులు అమ్మవారిని దర్శించుకోవడానికి ఎటువంటి ఇబ్బందులు పడకుండా చూడవలసిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని వసతి ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఆలయ ప్రాంగణంలో పరిశుభ్రత పాటించాలని ప్రతి ఒక్క భక్తుడికి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం కొల్లేటి గ్రామంలో ఉన్న పెద్దింటి అమ్మవారిని దర్శించుకున్నారు ఆయనకు ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికి ఆశీర్వాదం ఇచ్చియున్నారు అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేయడం జరిగిందని ఆలయ కార్యనిర్వహణాధికారి కూచిపూడి శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో కైకలూరు తాహసిల్దార్ ఇబ్రహీం, కైకలూరు సీఐ రవికుమార్, కైకలూరు రూరల్ సీఐ, కైకలూరు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సమన్వయంతో ఎమ్మెల్సీ విజయం సాధిద్దాం

## గొట్టిపాటి రవికుమార్.

భీమవరం::( పబ్లిక్ రూల్ ప్రతినిధి) పశ్చిమగోదావరి జిల్లా ఎన్డీఏ ఉమ్మడి కూటమి సమన్వయ కమిటీ సమావేశం పశ్చిమగోదావరి జిల్లా టిడిపి అధ్యక్షుడు మంతెన రామరాజు అధ్యక్షతన భీమవరంలోని బి వి రాజు కాలేజ్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఇన్చార్జ్ మంత్రి, ఏపీ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ తూర్పు పశ్చిమ ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ పట్టభద్రుల శాసనమండలి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం విజయానికి కూటమి నాయకులు సమన్వయంతో ప్రణాళిక బద్ధంగా పనిచేస్తూ విజయం





సాధించాలని దిశానిర్దేశం చేశారు.టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యులు ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ కుటమీ నాయకులు ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలోని ఉద్యోగులను నిరుద్యోగ పట్టభద్రులను కలసి ఎన్డీఏ ప్రభుత్వ పనితీరును వివరించి మొదటి ప్రాధాన్యత ఓటును అభ్యర్థిస్తూ ప్రచారాన్ని నిర్వహించాలన్నారు.

నర్సాపురం జనసేన ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థి విజయానికి ఉమ్మడి పార్టీల నాయకులతో కలిసి పనిచేస్తూ వారి సలహాలు సూచనలతో అత్యధిక మెజార్టీని సాధిస్తామన్నారు.టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జ్ తోట సీతారామలక్ష్మీ మాట్లాడుతూ పట్టభద్రుల శాసనమండలి ఎన్నిక గురించి వరస సమావేశాలు నిర్వహించుకుంటూ వస్తున్నామని త్వరలోనే విభజన కమిటీలతో ప్రచారాన్ని వేగవంతం చేస్తామన్నారు. ఏపీఐఐసీ చైర్మన్ జిల్లా టిడిపి అధ్యక్షుడు మంతెన రామరాజు మాట్లాడుతూ పట్టభద్రుల జాబితాలోని ప్రతి 30 మంది ఓటర్లకు కూటమి ప్రతినిధిని నియమించి స్థానిక నాయకులతో ప్రచారం నిర్వహించాలని తెలిపారు.కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం మాట్లాడుతూ జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు గ్రామాలు ప్రాంతాల వారీగా ఓటర్ల జాబితా అందిస్తామని ప్రతి పట్టభద్రుల ఓటర్ను కలిసి వారి సెల్ నెంబర్ నమోదు చేసి వారికి కరపత్రాలను ఇస్తూ ఓట్లు అభ్యర్థించాలన్నారు.

ఉమ్మడి ప.గో. గోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వ విజయాలను వివరిస్తూ విన్నుత రీతిలో సోషల్ మీడియా ఇతర ప్రచారాలతో పట్టభద్రుల ఓటును కూటమి అభ్యర్థికి వచ్చేలా మలుచుకోవాలన్నారు.జిల్లా బిజెపి అధ్యక్షురాలు శ్రీదేవి మాట్లాడుతూ నేటి వరకు నిర్వహించిన శాసనమండలి సభ్యుని ఎన్నిక అవగాహన సమావేశాలవల్ల ప్రతి ఒక్కరికి పూర్తి అవగాహన వచ్చిందని కూటమి పార్టీల నాయకులతో బిజెపి కార్యకర్తలు నాయకులు కలిసి పనిచేసి అభ్యర్థి విజయానికి కృషి చేస్తామన్నారు.సమావేశంలో కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు కన్స్యూమర్ ప్రొటెక్షన్ సేల్ చైర్మన్ పీతల సుజాత క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ వేగేశ్న సూర్యనారాయణ రాజు(కనకరాజు సూరి) బిజెపి జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు వినోద్ టిడిపి జనసేన బిజెపి 7 నియోజకవర్గాల ఇన్చార్జిలు పొత్తూరి ఆంజనేయరాజు వలవల మల్లికార్జునరావు (బాబ్జి) జనసేన పార్టీ ఉండి నియోజకవర్గ ఇన్చార్జ్ జుత్తుగ నాగరాజు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్రావు టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి టిడిపి రాష్ట్ర కార్యదర్శులు కోళ్ల నాగేశ్వరరావు వెండ్ర శ్రీనివాస్ పిచ్చెట్టి బాబు ఎన్డిఏ కూటమి రాష్ట్ర జిల్లా కార్యవర్గ సభ్యులు నియోజకవర్గ కన్వీనర్లు తదితర నాయకులు పాల్గొన్నారు.

# అంగన్వాడిల సమస్యలపై రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముకి లేఖలు

## ఫిబ్రవరి 17,18,19 తేదీలలో ప్రాజెక్టు కేంద్రాలలో ఆందోళనలు

## ఐసిడిఎస్ బడ్జెట్ కుదింపు పేదల పిల్లలకు, గర్భిణీలకు నష్టం - సిఐటియు

కాకినాడ,( పబ్లిక్ రూల్ ప్రతినిధి) అంగన్వాడీల సమస్యలను పరిష్కరించడంలో గత పదేళ్ల నుండి కేంద్రంలోని మోడి ప్రభుత్వ నిర్లక్షాన్ని ప్రశ్నిస్తూ రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముగారు కలుజేసుకోని పరిష్కరించాలని కోరుతూ జిల్లాలో ఉన్న అంగన్వాడీ టీచర్, ఆయాలు 4వేల మంది లేఖలు పంపిస్తున్నట్లు ఏపీ అంగన్వాడీ వర్కర్స్ %డ% హెల్పర్స్ యూనియన్, సిఐటియు అనుబంధం కచేరిపేట, సిఐటియు కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్సులు దడాల పద్మావతి, ఎరుబండి చంద్రవతిలు తెలిపారు. వివరాల్లోకెళితే




2022లో సుప్రీంకోర్టు గుజరాత్ ప్రభుత్వాన్ని అంగన్వాడీలకు గ్రాడ్యుటి చెల్లించాలని, నాలుగో తరగతి ఉద్యోగులుగా క్రమబద్ధీకరించాలని ఆదేశాలు ఇచ్చినా కూడా బిజెపి ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానం తీర్పును కూడా బేఖాతరు చేస్తుందని విమర్శించారు. దీనిని నిరసిస్తూ దేశవ్యాప్త ఉద్యమాన్ని నడపబోతున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే గౌరవనీయ రాష్ట్రపతి ముర్ము గారిని కలగజేసుకుని సుప్రీంకోర్టు తీర్పుని దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ దేశవ్యాప్తంగా అంగన్వాడీలందరూ లేఖలు పంపుతున్నట్లు తెలిపారు. గత పదేళ్ల కేంద్ర బడ్జెట్ చూసుకుంటే అంగన్వాడీ వ్యవస్థను నిర్వహించే ఐసిడిఎస్ బడ్జెట్ ప్రతి సంవత్సరం కుదించబడుతుందని, దీనివల్ల పేద, దళిత, బహుజన పిల్లలకు, గర్భిణీలకు అందే పౌష్టికాహారం దూరమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. స్వచ్ఛంద సంస్థల పేరుతో అంగన్వాడీ వ్యవస్థను నిర్వహించే ప్రయత్నం చేస్తే ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 42 రోజుల సమ్మె సందర్భంగా అప్పటి ప్రభుత్వం రాసిచ్చిన మినిట్స్ కాపీలో అన్నిటినీ అమలు చేస్తామని చెప్పిన కూటమి నాయకులు అధికారంలోకి వచ్చి 8 నెలలు కావస్తున్నా మట్టి ఖర్చులు మినహా ఏ ఒక్కటీ అమలు చేయలేదని ఇందు నిమిత్తం ఫిబ్రవరి 17, 18, 19 తేదీలలో ఒప్పందాన్ని అమలు చేయాలని కోరుతూ, వేతనాలు ధరలకు అనుగుణంగా పెంచాలని, యాప్ ల పనిభారన్నీ తగ్గించాలని డిమాండ్ చేస్తూ అన్ని ప్రాజెక్టు ఆఫీసుల ముందు ఆందోళనలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యాన్ని విడనాడి తక్షణం అంగన్వాడీలను 4వతరగతి ఉద్యోగులుగా క్రమబద్ధీకరించి, గ్రాడ్యుటి చెల్లించాలని, ఐసిడిఎస్ ను సంస్థాగతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ పత్రిక సమావేశంలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు దాడి బేబీ, రాజేశ్వరి, ఎస్తేరు రాణి, వీరమణి, సుజాత, జ్యోతి, బుల్లెమ్మ, మేరీ సమాధానం, నీరజ, ఎస్.రాణి, శు భరత్నం తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పండుగగా రథసప్తమి

**- అరసవెల్లి సూర్య దేవాలయం నుంచి శ్రీకారం**
**- రాష్ట్రవ్యాప్తంగా పురాతన ఆలయాలకు పూర్వవైభవం**
**- రూ.38 కోట్లతో నెల్లూరుజిల్లాలో 18 ఆలయాల పునర్నిర్మాణానికి చర్యలు**
**- రాష్ట్రవ్యాప్తంగా శైవ క్షేత్రాల్లో మహాశివరాత్రికి విస్తృత ఏర్పాట్లు**
**- మంత్రి నారాయణతో చర్చించి మూలాపేట శివాలయం అభివృద్ధి చర్యలు**
**- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**

నెల్లూరు( **పబ్లిక్ రూల్ ప్రతినిధి)**






సమస్త మానవళికి వెలుగులు ప్రసాదించే సూర్యభగవానుడికి అత్యంత ప్రీతికరమైన రథసప్తమిని రాష్ట్ర పండుగగా ప్రకటించినట్లు రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. మంగళవారం ఉదయం రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని నెల్లూరు నగరంలోని మూలాపేట శ్రీ మూలస్థానేశ్వరస్వామి ఆలయాన్ని మంత్రి సందర్శించి మహాశివుడిని, అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలోని సూర్యభగవానుడిని దర్శించుకుని ప్రత్యేక అభిషేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలతో రథసప్తమి వేడుకలను రాష్ట్ర పండుగగా ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు. అరసవెల్లిలోని ప్రముఖ సూర్య భగవానుడి ఆలయం నుంచి రాష్ట్రవ్యాప్తంగా రథసప్తమి వేడుకలకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున అరసవెల్లిలో ముఖ్యమంత్రి పట్టువస్త్రాలు సమర్పించాల్సి వుండగా, ఆ ప్రాంతంలో ఎన్నికలకోడ్ అమలులో వున్నందున దేవాదాయశాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రభుత్వ లాంఛనాలతో పట్టువస్త్రాలు సమర్పించినట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆలయాల్లో ఘనంగా రథసప్తమి పూజాకార్యక్రమాలను దేవాదాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు చెప్పారు. గత ప్రభుత్వం ఆలయాలను పూర్తిగా విస్మరించిందని, తమ ప్రభుత్వం ఆలయాల పవిత్రత, సనాతన ధర్మం పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రవ్యాప్తంగా పురాతన ఆలయాలను ఆగమశాస్త్రం ప్రకారం పున:నిర్మించి పూర్వవైభవానికి చర్యలు చేపట్టినట్లు చెప్పారు. నెల్లూరుజిల్లాలో 18 ప్రసిద్ధ ఆలయాల పున:నిర్మాణానికి రూ.38 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా మహాశివరాత్రి పర్వదినాన్ని అన్ని ప్రముఖ శైవక్షేత్రాల్లో అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు విస్తృతమైన ఏర్పాట్లు చేపట్టేలా అధికారులకు ఆదేశాలిచ్చినట్లు చెప్పారు. శ్రీకాళహస్తి, ద్రాక్షారామం, శ్రీశైలం, మహానంది, కోటప్పకొండ మొదలైన ప్రసిద్ధ శైవక్షేత్రాల్లో భక్తుల రద్దీకనుగుణంగా, భక్తులందరూ సంతృప్తికరంగా మహాదేవుడిని దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. నెల్లూరు మూలాపేట శివాలయంతో తమ కుటుంబానికి ప్రత్యేక అనుబంధం వుందన్న మంత్రి, ప్రతి ఏటా రథసప్తమి పూజలను తమ కుటుంబం ఆధ్వర్యంలో ఉభయదాతలుగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. నెల్లూరు సిటీ ఎమ్మెల్యే, రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి నారాయణతో కలిసి శివాలయాన్ని సందర్శించి ఆలయ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వం పురాతన రాతి కట్టడాలకు రంగు వేసి వాటి రూపుకోల్పోయేలా చేసిందని, తమ ప్రభుత్వ హయాంలో అన్ని ఆలయాల్లోని రాతికట్టడాలను యధావిధిగా వుంచేలా, రంగులను తొలగించి పూర్వం ఎలా వున్నాయో అదేవిధంగా నిర్మించేందుకు చర్యలు చేపట్టినట్లు మంత్రి స్పష్టం చేశారు. భవిష్యత్ తరాలకు మన ఆలయాల విశిష్టత, చరిత్ర తెలిసేలా, వేదాలు, ఆగమ శాస్త్రాలను తూచా తప్పకుండా పాటిస్తూ సనాతన హిందూ ధర్మ పరిరక్షణే లక్ష్యంగా తమ ప్రభుత్వం ఆలయాల పూర్వవైభవానికి దృఢ సంకల్పంతో పనిచేస్తుందని మంత్రి చెప్పారు. ఆ ఆదిత్యుని దివ్యతేజోవంతమైన వెలుగులతో ప్రతిఒక్కరి జీవితం ఆనందమయం కావాలని, రాష్ట్ర ముఖ్యమంత్రికి, రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రజలందరిపై సూర్యభగవానుడి ఆశీస్సులు మెండుగా ఉండాలని మంత్రి ఆకాంక్షించారు. తొలుత శివాలయానికి విచ్చేసిన మంత్రి ఆనంకు ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం వేద ఆశీర్వచన మండపంలో మంత్రిని ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్లు కోవూరు జనార్దన్‌రెడ్డి, శ్రీనివాసరావు, ఈవో అర్వభూమి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని పీహెచ్ లో అవగాహన కార్యక్రమం

బెల్లంకొండ **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**





పల్నాడు జిల్లా బెల్లంకొండ మండలం చంద్రాజుపాలెం పిహెచ్సిలో డాక్టర్ హంసుదర్ మరియు డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి ఆధ్వర్యంలో క్యాన్సర్ పై అవగాహన డాక్టర్ ఆర్ శ్రీనివాస్ మాట్లాడుతూ క్యాన్సర్ ఇప్పుడు ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న మహమ్మారి. ప్రస్తుతం మన దేశంలో కూడా క్యాన్సర్ బాధితులు రోజురోజుకు పెరిగిపోతున్నారు. అయితే క్యాన్సర్ రావడానికి గల కారణాలను ఇది అని వైద్యులు చెప్పలేని పరిస్థితి ఉంది. మనం తీసుకుంటున్న ఆహారం, మన జీవనశైలి విధానం, చెడు అలవాట్లు ఇలా రకరకాల కారణాలతో ప్రజలు క్యాన్సర్ బారిన పడుతున్నారు .అయితే క్యాన్సర్ రిస్క్ తగ్గాలంటే క్యాన్సర్ రాకుండా ముందుగా జాగ్రత్తగా ఉండడం అవసరం.ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం 2025 థీమ్ ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం ఒక థీమ్ ను ఏర్పాటు చేస్తారు. 2025 సంవత్సరానికి థీమ్ 'యునైటెడ్ బై యూనిక్'. క్యాన్సర్ అనేది కేవలం చికిత్స ద్వారా గెలవాల్సిన పోరాటం కాదని, దాన్ని మూలాల నుండి తొలగించాల్సిన పోరాటం అని ప్రజలకు చెప్పడమే ఈ థీమ్ ఉద్దేశ్యం. క్యాన్సర్ లో అనేక రకాలు ఉన్నాయి. ప్రజల్లో క్యాన్సర్ లక్షణాలపై కూడా ఎలాంటి అవగాహన లేదు. ప్రపంచవ్యాప్తంగా కోటి మంది ప్రతి ఏడాది క్యాన్సర్ తో మరణిస్తున్నట్టు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ఇక మనదేశం విషయానికి వస్తే ఏటా సుమారు పదకొండు లక్షల మందికి క్యాన్సర్ సోకుతున్నట్టు తెలుస్తోంది. ముఖ్యంగా రొమ్ము క్యాన్సర్, నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, బ్లడ్ క్యాన్సర్ వంటివి అధికంగా వస్తున్నాయి. క్యాన్సర్ రావడానికి వయసు పెరగడం, జన్యుపరమైన కారణాలు, రోగనిరోధక వ్యవస్థ సరిగా పనిచేయకపోవడం, మద్యపానం, ధూమపానం, చెడు ఆహారపు అలవాట్లు వంటివే కారణాలు. తెలియపరచి ఆశాడే సందర్భంగా ఆశలకు పి హెచ్ సి సిబ్బందికి ముఖ్య అతిథిగా డాక్టర్ ఆమ్సదర్ పాల్గొని వ్యాధి నిరోధక శక్తి పెంచడానికి ఆయుష్ మందులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మణికుమారి సి హెచ్ ఓ ఎం.ఎల్.హెచ్.పీలు ఏఎన్ఎంలు భాష సూపర్వైజర్ సత్యనారాయణ ఆప్తాల్మిక్ ఆఫీసర్ ఆయుష్ సిబ్బంది వెంకటరామయ్య గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# శివాలయం ఆలయానికి కంబాల శ్రీనివాసరావు రెండు లక్షల రూపాయలు భారీ విరాళం..

గోకవరం **( పబ్లిక్ రూల్ ప్రతినిధి)**



గోకవరం గ్రామ శివారులోని శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి వారి శివాలయం ఆలయ వద్ద అభివృద్ధి పనులకు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు రెండు లక్షలు రూపాయలు భారీ విరాళాన్ని కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలోనే శివాలయం వద్ద అభివృద్ధి పనులకు ఐదు లక్షల రూపాయలు విరాళం ప్రకటించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా తొలి విడత రెండు లక్షలు రూపాయలను సోమవారం రాత్రి గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ, బీజేపీ నియోజకవర్గ కార్యాలయం వద్ద ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. హిందూ ధర్మ పరిరక్షణకు, ఆలయాల అభివృద్ధికి, నిరుపేదల సంక్షేమానికి, ప్రజల కష్టాలను తీర్చడానికి నిరంతరం కృషి చేస్తూనే ఉంటానన్నారు. ప్రజలకు సేవ చేయడం కోసమే రాజకీయలోకి వచ్చినట్లు తెలిపారు. ప్రజలు సహాయ, సహకారాలు అందిస్తే గోకవరం గ్రామాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా కళ్యాణ్, ఉంగరాల మణిరత్నం, శివాలయ ఆలయ కమిటీ సభ్యులు, శివ, కనక రాజు, త్రిమూర్తులు, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

# గోసంరక్షణ కార్యక్రమం నిర్వహించిన పాలచర్ల నాగేంద్ర చౌదరి

## రథసప్తమి సందర్భంగావేలాది మంది భక్తులకు ప్రసాదం, మజ్జిగ మంచినీళ్ల పంపిణీ



కాకినాడ జిల్లా పెద్దాపురం, జగ్గంపేట( **పబ్లిక్ రూల్ ప్రతినిధి)** సేవరత్న అవార్డు గ్రహీత,భారతీయ ధర్మ పరిషత్ కాకినాడ జిల్లా అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి గ ఆధ్వర్యంలో రథసప్తమి మహా పర్వదినం సందర్భంగాపెద్దాపురం పాండవుల మెట్ట పై వెలసియున్న శ్రీ సూర్యనారాయణ స్వామివారిఆలయం కొండ కింద నాగేంద్ర చౌదరి ఆధ్వర్యంలో గో సంరక్షణ కార్యక్రమం నిర్వహించారు. పులిహోర మంచినీళ్లు మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ గోమాత ప్రాముఖ్యత తెలియజేస్తూ,గోవునుభారతీయులజాతీయ సంపద అని గోమాతను మనం అందరం కాపాడుకోవాలి, కేంద్ర ప్రభుత్వం తక్షణమే గోమాతరం జాతీయ జంతువుగా పరిగణిస్తూ సంపూర్ణ గోవధ నిషేధించాలి,

అలాగే రాష్ట్ర ప్రభుత్వం గోవుని రాష్ట్ర జంతువుగా ప్రకటిస్తూ గో సంరక్షణకు రైతులకు గోశాలలకు కనీస వేతనం కల్పించాలి, తిరుమల తిరుపతి దేవస్థానం జిల్లాల వారీగా గోశాలు ఏర్పాటు చేసి గోశాలల నుంచి వచ్చిన స్వచ్ఛమైన ఆవు నేతితో శ్రీవారికి లడ్డు ప్రసాదం నైవేద్యంగా సమర్పించాలని టీటీడీ పాలకమండలిని కోరారు, ఈ కార్యక్రమంలో భారతీయ ధర్మ పరిషత్ సభ్యులు సేవాదళాలు 200 మందికి పైగా పాల్గొన్నారు,

ఈ కార్యక్రమంలో ప్రసాద వితరణ లో పులిహోర ప్రసాదం మజ్జిగ వాటర్ ప్యాకెట్ గుడికి వచ్చిన భక్తులకు బాటసారులకు 5000 మందికి పంపిణీ చేశామని తెలియజేశారు, హిందువులు అందరూ ధర్మమార్గంలో నడవాలి ధర్మం పాటించాలి గోవులను రక్షించాలి గోవులను పోషించాలని నాగేంద్ర చౌదరి తెలియజేశారు.

# రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని నెల్లూరు నగరంలోని మూలపేట శ్రీ మూలస్థానేశ్వర స్వామి వారిని

## దర్శించుకున్న రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

నెల్లూరు( **పబ్లిక్ రూల్ ప్రతినిధి)**





నెల్లూరు నగరంలోని మూలపేట శ్రీ మూలస్థానేశ్వర స్వామి వారిని దర్శించుకున్న రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని శివాలయానికి విచ్చేసిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి వేద మంత్రోచ్ఛారణలతో పూర్ణకుంభ స్వాగతం పలికిన అర్చకులు, అధికారులు మూలపేట శివాలయంలోని శ్రీ సూర్య భగవానుడిని దర్శించుకుని ప్రత్యేక అభిషేక పూజల్లో పాల్గొన్న మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

# నగర వనాల ఏర్పాటుకు చర్యలు..

## కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్



పిఠాపురం/గొల్లప్రోలు( **పబ్లిక్ రూల్ ప్రతినిధి)** జిల్లాలో నగర, పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు అవసరమైన నగరవనాలు ఏర్పాటుకు అధికారులు తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. నగర వనం ఏర్పాటులో భాగంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మంగళవారం పిఠాపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రక్కన ఉన్న ప్రదేశాన్ని రెవిన్యూ, సర్వే అధికారులతో కలిసి పరిశీలించారు. భూ రీకార్డులను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించే లక్ష్యంతో నగర, పట్టణ ప్రాంతాల్లో జిల్లాలో నగర వనాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ పనులకు సంబంధించి రెవెన్యూ, సర్వే అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో ప్రభుత్వ భూములు అనువైన ప్రదేశాలను గుర్తించాలన్నారు ప్రాముఖ్యంగా ఎకో టూరిజం కేంద్రాలను అభివృద్ధి చేసేందుకు అనువైన ప్రదేశాలను గుర్తించాలని అధికారులు ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ గొల్లప్రోలు మండలం, చందుర్తి గ్రామ పరిధిలోని భూములను పరిశీలించారు. భవిష్యత్తులో స్థాపించబోయే పరిశ్రమలకు అనువైన ప్రాంతాలను గుర్తించాలని సూచించారు. అనంతరం ఏలేశ్వరం మండలం రమణయ్యపేట నుంచి జెడ్డంగి అన్నవరం వరకు నిర్మిస్తున్న ఆర్ అండ్ బి రహదారిని పరిశీలించారు. రమణయ్యపేట లోని మండల ప్రజా పరిషత్ ఆదర్శ పాఠశాల వద్ద రహదారి నిర్మాణానికి అనుసరిస్తున్న విధానాలను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లి బాబు, పిఠాపురం మున్సిపల్ కమిషనర్ కనకారావు, పిఠాపురం, గొల్లప్రోలు, ఏలేశ్వరం తహసీల్దార్లు, ఎంపీడీవోలు, సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో డొక్కా సీతమ్మ క్యాంటీన్లో అన్నదానం

## తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో నిర్విరామం గా సాగుతున్న డొక్కా సీతమ్మ క్యాంటీన్



కాకినాడ జిల్లా జగ్గంపేట :( **పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

జగ్గంపేట నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటలో పాత పోలీస్ స్టేషన్ వద్ద సార్వత్రిక ఎన్నికల అనంతరం ప్రతీ మంగళవారం జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు . ఈ రోజు కార్యక్రమానికి జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ మరియు రామచంద్రపురం గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణశేఖర్ హాజరై జనసైనికులతో కలిసి పేదలకు అన్నం వడ్డించారు. ఈరోజు ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ద్వారా 500 మంది భోజనాలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారు స్ఫూర్తితో గత ఎన్నికల అనంతరం నుండి ఈ డొక్కా సీతమ్మ అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు .ఈ కార్యక్రమం లో రామచంద్రపురం గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి సాయిగుణశేఖర్,రాజనాల శ్రీను,సూరపురెడ్డి నరేష్,మాదారపు వీరబాబు , కుంచె రాజు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# కష్టాల్లో ఉన్నవారికి అండగా కంబాల శ్రీనివాసరావు

## బ్రెయిన్ స్ట్రోక్ బాధితులకు 20,000 వేలు రూపాయలు ఆర్థిక సాయం..



గోకవరం ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

కష్టల్లో ఉన్నవారికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు అండగా నిలుస్తున్నారు. నేనున్నానంటూ భరోసా కల్పించి వారి కన్నీటిని తుడుస్తున్నారు. గోకవరం మండలం అచ్చుతాపురం గ్రామానికి చెందిన చింతల మల్లికార్జునరావు బ్రెయిన్ స్ట్రోక్ తో బాధపడుతున్నాడు. వైద్య ఖర్చులు కోసం సాయం చేయాలని అతని కుమారుడు, బంధువులు స్నేహితులు సోమవారం రాత్రి కంబాల శ్రీనివాసరావు కార్యాలయం వచ్చి కోరిగా తక్షణమే స్పందించిన ఆయన 10,000 వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వైద్య పరీక్షలు కోసం బెంగళూరు తరలిస్తున్నారు. ఆయనను అంబులెన్స్ లో తీసుకెళ్లడానికి అయ్యో ఖర్చు తానే అందిస్తానని తెలిపారు. అలాగే అచ్యుతాపురం గ్రామానికి చెందిన మేగిపాటి రాజు బ్రెయిన్ స్ట్రోక్ తో బాధపడుతున్నాడు. అతని కుటుంబ పలు కష్టాలతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. కంబాల శ్రీనివాసరావు వద్దకు వచ్చి వారి భాదలను చెప్పుకొని వైద్య ఖర్చుల కోసం సాయం చేయాలని కోరగా వారి దయనీయ స్థితిని చూసి చలించిపోయారు. తక్షణమే 10,000 వేల రూపాయలు నగదు, 20 కేజీల బియ్యం అందజేశారు. ప్రతి నెల కుటుంబానికి 20 కేజీల బియ్యం ఉచితంగా అందజేస్తానని చెప్పారు. అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని, ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా కళ్యాణ్, ఉంగరాల మణిరత్నం, నల్లాల వెంకన్న బాబు, బీజేపీ దళిత యువత తదితరులు పాల్గొన్నారు

# పేకాట ముక్కల రాయుళ్ల అరెస్టు.

బి.కొత్తకోట ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి)**



బి.కొత్తకోట మండలంలోని శీలంవారిపంచాయతీలోని గుడిపల్లి గ్రామం వద్ద మధుకర్ రెడ్డి మామిడి తోపులో పేకాట ముక్కల జూదం ఆడుతున్న సమాచారాన్ని తెలుసుకున్న స్థానిక సీఐ జీవన్ గంగనాథ్ బాబు ఆయన పోలీస్ సిబ్బందితో కలిసి ఆ ప్రదేశంలో పేకాట ముక్కలు జూదం ఆడుతున్న రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. జూదం ఆడుతున్న ముద్దాయిలు దాదం జి.విశ్వేశ్వర్ రెడ్డి. సుదర్శన్ రెడ్డి. దేవి రెడ్డి. రాజేశ్వర్ రెడ్డి. నగేష్. బొమ్మ స్వామి చిన్ని కృష్ణ. రామలింగారెడ్డి. మోపురి రాజన్న. ఎన్. నాగ శేషు. తోపాటు కొంతమంది వ్యక్తులను అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు. జూదం ఆడుతున్న వారి వద్ద నుంచి 1.30.720 రూపాయలను నగదు తో పాటు 5 మోటర్ బైక్ లతోపాటు 8 సెల్ మొబైల్స్ ను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు స్థానిక సీఐ జీవన్ గంగనాథ్ బాబు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# తిరుమలలో అంగరంగ వైభవంగా రథసప్తమి వేడుకలు

## పాల్గొన్న టిటిడి బోర్డు మెంబర్ జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దంపతులు

తిరుమల( **పబ్లిక్ రూల్ ప్రతినిధి)**

జగతికి వెలుగులు పంచే దినకరుడి పండుగ రథసప్తమి అంగరంగ వైభవంగా తిరుమలలో జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు మెంబర్ జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మణి దంపతులు, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ సతీమణి లక్ష్మీదేవి హాజరై స్వామివారిని దర్శించుకుని





సప్త వాహనాలను కనులారా తిరిగించారు. రథసప్తమి వేడుకలు కనులపండువగా సాగుతున్నాయి. ఇవాళ సప్త వాహనాలపై శ్రీవారు భక్తులను అనుగ్రహిస్తున్నారు. ఇందులో భాగంగా తొలుత సూర్యప్రభ వాహనంపై తిరుమాడవీధుల్లో మలయప్ప స్వామిని ఊరేగించారు.ప్రత్యేక ఏర్పాట్లు చేసిన టీటీడీ : అంతకుముందు టీటీడీ అధికారులు వాయువ్య దిశలో సూర్యప్రభ వాహనాన్ని నిలిపి సూర్య కిరణాలు తాకిన వెంటనే వాహన సేవలను ప్రారంభించారు. తిరుమలేశుడ్ని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేసింది. చలి, ఎండ, వర్షానికి ఇబ్బంది లేకుండా గ్యాలరీల్లో జర్మన్ షెడ్లు ఏర్పాటు చేశారు. 130 గ్యాలరీల్లో ప్రత్యేకంగా ఫుడ్ కౌంటర్లు ఏర్పాటు చేశారు. భక్తులకు నిరంతరాయంగా టీ, కాఫీ, పాలు, మజ్జిగ, మంచినీరు, సాంబారన్నం, పెరుగన్నం, పులిహోర, పొంగలి అందిస్తున్నారు . గ్యాలరీల్లోకి చేరుకోలేక బయట ఉన్నవారి కోసం ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. మాడవీధుల్లోని గ్యాలరీల్లో సౌకర్యాల పర్యవేక్షణకు సీనియర్ అధికారులకు విధులు కేటాయించారు.

# ఆలయాల సందర్శనకు పవన్ కళ్యాణ్ !

తమిళనాడు ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి)**



ఏపీ డిప్యూటీ సీఎం గత వారం పది రోజులుగా బయట కనిపించడం లేదు. ఢిల్లీలో ఎన్నికల ప్రచారానికి వెళ్లలేదు. అదే సమయంలో ఆయన అధికారిక రివ్యూలు కూడా నిర్వహించలేదు. ఈ మధ్యలో నాగబాబు పుంగనూరులో సభ పెట్టారు. పవన్ కల్యాణ్ వ్యక్తిగత పర్యటన కోసం సింగపూర్ వెళ్లారని జనసేన వర్గాలు చెబుతున్నాయి. ఇప్పుడు ఆయన తిరిగి వచ్చారు కూడా. అయితే ఇప్పుడు కొత్తగా ఆయన ఆలయాల సందర్శన కార్యక్రమం పెట్టుకున్నారని జనసేన వర్గాలు చెబుతున్నాయి.

సింగపూర్ నుంచి హైదరాబాద్ చేరుకున్న పవన్ కళ్యాణ్ బుధవారం నుంచి కేరళలో పర్యటించబోతున్నారు. అక్కడ కూడా పూర్తిగా వ్యక్తిగత పర్యటనేనని.. అధికారిక పర్యటన కాదని చెబుతున్నారు. అనంత పద్మనాభ స్వామి ఆలయం సహా పలు ఆలయాలను ఆయన సందర్శిస్తారు. పవన్ వెంట కేరళ క్యాడర్ కు చెందిన ఐఏఎస్ అధికారి కృష్ణతేజ కూడా వెళ్తున్నట్లుగా తెలుస్తోంది. ఆయన డిప్యుటేషన్ పై ప్రస్తుతం ఏపీలో %ా% పవన్ శాఖల్లోనే పని చేస్తున్నారు పవన్ కళ్యాణ్ కేరళ పర్యటన తర్వాత మూడు రోజుల పాటు తమిళనాడు ఆలయాలను కూడా సందర్శిస్తారన్న ప్రచారం జరుగుతోంది. అదే జరిగితే అక్కడ రాజకీయంగా పవన్ పర్యటన హాట్ టాపిక్ అవుతుంది. సనాతన ధర్మంపై ఉదయనిధి చేసిన వ్యాఖ్యలను పవన్ ఖండించారు. ఆ అంశంపై తమిళనాడులో దుమారం రేగింది. లడ్డూ వివాదం వచ్చినప్పుడు పవన్ ఇచ్చిన తమిళ ఇంటర్వ్యూ కూడా అక్కడ వైరల్ అయింది. పవన్ తమిళనాడులో ఆలయాలు సందర్శిస్తారంటే.. అక్కడ రాజకీయంగానూ అది పెద్ద న్యూసే అవుతుంది.

# దుర్గమ్మ ఆలయానికి విద్యుత్ వెలుగులు అందించిన గళ్ళ రాము

## ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్న గళ్ళ రామునకి అభినందనలు తెలిపిన జ్యోతుల నవీన్





గోకవరం( **పబ్లిక్ రూల్** ప్రతినిధి)

తంటికొండ గోకవరం మార్గమధ్యలో ఉన్న కనక దుర్గమ్మ ఆలయానికి దాతలు సహకారంతో విద్యుత్ వెలుగులు , సత్యసాయి త్రాగునీరు ట్యాంకు అందించిన భూపతిపాలెం స్కూలు చైర్మన్ గళ్ళ రామచంద్రరావు (రాము). ఈకార్యక్రమంలో టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యుత్ , వాటర్ ట్యాంకును ప్రారంభించారు. తంటికొండ గోకవరం మార్గ మధ్యలో అమ్మవారు వెలిసి 25 సంవత్సరాలు కావస్తున్నది. నిత్యం భక్తులు అమ్మవారిని దర్శించుకున్నప్పటికిని గుడికి త్రాగు నీరు గానీ ,కరెంటు సదుపాయం గానీ ఇప్పటివరకు అందలేదు. నిత్యం అదే రోడ్డుపై ప్రయాణం చేసే గాదెలపాలెం గ్రామానికి చెందిన మండల టీడీపి నాయకులు, భూపతి పాలెం రెసిడెన్షియల్ స్కూల్ చైర్మన్ గళ్ళ రాము ఆలయ అభివృద్ధి బాధ్యతలను భుజానికేసుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దృష్టికి కరెంటు సమస్యను, త్రాగునీటి సమస్యను తీసుకెళ్లి దాతల సహకారంతో సుమారు లక్షా ముప్పై వేల రూపాయలతో కరెంటును, మంచినీటిని గుడికి అందే విధంగా బాధ్యతలు తీసుకున్నారు. ఆలయ అభివృద్ధికి శ్రమిస్తున్న గళ్ళ రామును జ్యోతుల నవీన్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా గళ్ళ రాము మాట్లాడుతూ గుడి సమస్యలను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దృష్టికి తీసుకెళ్లగా సంబంధిత అధికారులతో మాట్లాడటం జరిగిందని, అదేవిధంగా అమ్మవారి గుడి అభివృద్ధికి దాతలు కూడా ముందుకు రావడం జరిగిందన్నారు. ఇందుకుగాను స్థానిక ఎమ్మెల్యేకు, దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో నాగం వేంకటపతి, బదిరెడ్డి బాబీ, రవి , పెద్దడా వెంకన్న దొర ,కర్రి శివ , గెడ్డం బాబు ,కొన శివ నాయుడు,కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రావులపాలెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్సీ ఎన్నికలపై పరిశీలకులు గణేష్ కుమార్ సమావేశం



రావులపాలెం, ( **పబ్లిక్ రూల్** ప్రతినిధి)

కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆదేశాల మేరకు యువ నాయకులు బండారు సంజీవ్ ఆధ్వర్యంలో రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గ పరిశీలకులు,రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ పోలుపర్తి వెంకట గణేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేష్ కుమార్ మాట్లాడుతూ చంద్రబాబు ఆదేశాల మేరకు ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థిని గెలుపుంచు కోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. ఈ విజయం కోసం అందరి సహకారంతో కలసి ముందుకు సాగుతామని నియోజకవర్గంలో పట్టభద్రులను కలసి కూటమి అభ్యర్థి గెలుపు కోసం సహకరించాలని కోరతామన్నారు.

బండారు సంజీవ్ మాట్లాడుతూ ఎన్నికల పరిశీలకులుగా విచ్చేసిన గణేష్ కుమార్ సలహాలు,సూచనలు తీసుకుంటూ ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం గెలుపు కోసం కృషి చేయాలని నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు,వాసిరెడ్డి రాంబాబు,ఆకుల రామకృష్ణ,చిలువూరి సతీష్ రాజు,గుత్తుల పట్టాభి రామారావు,కేతా శ్రీనివాస్,కరుటూరి నరసింహారావు,కంఠంశెట్టి శ్రీనివాస్, ముత్యాల బాబ్జి మరియు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో కొత్తపేట లో

# థాంక్యూ నరేంద్ర మోడీ గారు

## కార్యక్రమం నిర్వహించడం జరిగింది

కొత్తపేట( **పబ్లిక్ రూల్** ప్రతినిధి)



పేదలకు సామాన్య కుటుంబాలకు రైతులకు మహిళలకు యువకులకు నిరుద్యోగులకు సానుకూలమైన బడ్జెట్ దేశానికి ఇచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి ధన్యవాదాలు : బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి పాలూరి జయ ప్రకాష్ నారాయణ(జేపీ) భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో కొత్తపేట లో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పరందేశ్వరి గారి ఆదేశాల మేరకు మరియు బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశి గారి ఆదేశాల మేరకు కొత్తపేట లో థాంక్యూ నరేంద్ర మోడీ గారు కార్యక్రమ నిర్వహించడం జరిగింది . ముందుగా కొత్తపేట పోస్ట్ ఆఫీస్ లో పోస్ట్ మాష్టర్ విఠల్ నాధ్ కి ఈ సందర్భంగా థాంక్స్ మోడీ జీ పోస్టు కార్డులు యువ మోర్చా కార్యకర్తలు తో కలసి ఇవ్వడం జరిగింది. అనంతరం బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి జయ ప్రకాష్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో నిర్మల సీతారామన్ గారు 2025 26 కేంద్ర బడ్జెట్ను ప్రవేశపెట్టడం జరిగింది. ఈ బడ్జెట్ ఈ బడ్జెట్ మహిళలకు రైతులకు యువకులకు నిరుద్యోగులకు పేదలకు సామాన్య కుటుంబాలకు ఉపయోగపడే బడ్జెట్ గా రూపొందించినందుకు నరేంద్ర మోడీ గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రజలనుండి పోస్ట్ కార్డు ద్వారా నరేంద్ర మోడీ గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ నరేంద్ర మోడీ గారికి ఉత్తరాలు పంపడం కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు కూటమితో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బంగారు భవిష్యత్తుగా బడ్జెట్ ఉందని పోలవరం నిర్మాణం కోసం రాజధాని నగరం అమరావతి రైల్వే మరియు జాతీయ రహదారులు ఆంధ్రప్రదేశ్లో ఎయిర్పోర్టు మరియు విశాఖ స్టీల్ ప్లాంట్ మొదలైన అంశాలు దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆశాజనకమైన బడ్జెట్ ఉందని అందుకే ప్రజలు కూడా బడ్జెట్ను స్వాగతిస్తున్నారని అందులో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించామని జేపీ తెలిపారు ఈ కార్యక్రమంలో యువ మోర్చా మండల అధ్యక్షుడు వలపశెట్టి కిరణ్ తేజ్ పెరబత్తుల విగ్నేష్ దూలం ప్రకాష్ దూలం మనోజ్ దూలం శివ వెంకీరెడ్డి సందీప్ కొండశెట్టి బాలు తదితరులు పాల్గొన్నారు.

# మరో ఫెర్రో పరిశ్రమ మూత?

**ప్రత్యేక ఆర్థిక మండలి (ఎస్ఈజడ్)లో**

**మరో ఫెర్రో కర్మాగారం మూసివేత దిశగా అడుగులు**

**రాజరాజేశ్వరి లలితా త్రిపుర సుందరి ఫెర్రో పరిశ్రమ**

**విద్యుత్ బకాయిలు చెల్లించని రాజరాజేశ్వరి లలితా త్రిపుర సుందరి అల్లాయిస్ కంపెనీ**

**గత నెల 23 నుంచి విద్యుత్ సరఫరా నిలిపివేత**

**ఆగిపోయిన ఉత్పత్తి- ముడి సరకు తరలింపునకు యాజమాన్యం చర్యలు**

**పసిగట్టి.. ఆందోళనకు దిగిన కార్మికులు**

అచ్యుతాపురం,( **పబ్లిక్ రూల్** ప్రతినిధి)



త్యేక ఆర్థిక మండలి (ఎస్ఈజడ్)లో మరో ఫెర్రో కర్మాగారం మూసివేత దిశగా అడుగులు వేస్తున్నది. ఫ్యాక్టరీని గుట్టు చప్పుడు కాకుండా మూసేయాలని యాజమాన్యం ప్రయత్నాలు చేసింది. అయితే కార్మికులు ఈ విషయాన్ని పసిగట్టి, వాహనాలను అడ్డుకోవడంతో వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే..


అచ్యుతాపురం ప్రత్యేక ఆర్థిక మండలిలో రాజరాజేశ్వరి లలితా త్రిపుర సుందరి ఫెర్రో అల్లాయిస్ ప్రైవేట్ లిమిటెడ్ కర్మాగారం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయింది. ఇందులో సుమారు 550 ఉద్యోగులు, కార్మికులు పనిచేస్తున్నారు. విద్యుత్ బకాయిలు పేరుకుపోవడంతో గత జనవరి 23వ తేదీ నుంచి కర్మాగారానికి విద్యుత్ సరఫరాను ఈపీడీసీఎల్ అధికారులు నిలిపివేశారు. అప్పటి నుంచి ఉత్పత్తి నిలిచిపోయింది. విద్యుత్ బకాయిలు చెల్లించి కర్మాగారంలో ఉత్పత్తిని పునఃప్రారంభిస్తామని యాజమాన్యం చెప్పింది. అయితే ఉన్నత ఉద్యోగాల్లో ఉన్న వారికి వాస్తవ పరిస్థితులు తెలియడంతో ఇక్కడ ఉద్యోగం మానేసి వేరే కర్మాగారాలకు వెళ్లిపోతున్నారు. మరోవైపు యాజమాన్యం కర్మాగారంలో కొంత ముడిసరకుతోపాటు ఉత్పత్తి చేసిన సరకును కంటైనర్లతో బయటకు పంపించేస్తున్నారు. యాజమాన్యం ఆంతర్యాన్ని కార్మికులు, కిందస్థాయి ఉద్యోగులు గుర్తించలేకపోయారు. కర్మాగారం పరిస్థితి ఎలా వుందో తెలుసుకోవడానికి మంగళవారం ఉదయం కొంతమంది కార్మికులు ఇక్కడకు వచ్చారు. పెద్ద సంఖ్యలో కంటైనర్లు కర్మాగారం వద్ద కనిపించడంతో ఇతర కార్మికులకు, ఉద్యోగులకు ఫోన్ల ద్వారా సమాచారం అందించారు. సాయంత్రానికి పెద్ద సంఖ్యలో కార్మికులు ఇక్కడకు చేరుకొని కంటైనర్లు కర్మాగారంలోకి వెళ్లకుండా అడ్డుకున్నారు. తమకు నాలుగు నెలల జీతాలు ఇవ్వాల్సి వుందని, కర్మాగారంలో ఉన్న ఉత్పత్తులతోపాటు ముడిసరకును ఎలా తరలిస్తారంటూ కార్మికులు మండిపడుతున్నారు. బుధవారం ఉదయం ఉంచి కర్మాగారం వద్ద భారీ ఎత్తున ఆందోళన చేస్తామని చెప్పారు.

అభిజిత్ బాటలోనే..

ప్రత్యేక ఆర్థిక మండలిలో అభిజిత్ ఫెర్రో అల్లాయిస్ కర్మాగారం గతంలోనే మూతపడింది. ఇప్పుడు రాజరాజేశ్వరి లలితా త్రిపుర సుందరి ఫెర్రో అల్లాయిస్ కూడా అదే బాటలో నడుస్తున్నది ఈ రెండు కర్మాగారాల యాజమాన్యాలు ఒక్కటే. విద్యుత్ బకాయిలు పేరుకుపోవడంతో అభిజిత్ కర్మాగారాన్ని గత సెప్టెంబరులో మూసివేశారు. కార్మికులకు నోటీసులు ఇచ్చి బకాయి వేతనాలు చెల్లిస్తామని చెప్పారు. కానీ ఇంకా 25 శాతం జీతాలు చెల్లించాల్సి వుంది. తాజాగా రాజరాజేశ్వరి కర్మాగారాన్ని అనధికారికంగా మూసేశారు. పైగా కార్మికులకు ఎటువంటి నోటీసులు జారీ చేయలేదు.

# రూపుమారనున్న తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్

తాడేపల్లిగూడెం ( **పబ్లిక్ రూల్** ప్రతినిధి)



అమృత్ స్టేషన్లలో ఒకటైన తాడేప ల్లిగూడెం రైల్వేస్టేషన్ రూపు మారనుంది. మ ఈ స్టేషన్ సర్వాంగ సుందరంగా తీరులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఆరు నెలలుగా జరుగుతున్న ఈ పనులు తాజాగా బడ్జెట్ అమృత స్టేషనులకు నిధులు కేటాయించడంపై మరింత ఉత్సాహంగా సాగుతున్నాయి. ఉమ్మడే పశ్చిమగోదావరి జిల్లాలోని వ్యాపార కేంద్రంగా ఉన్న ఈ రైల్వేస్టేషన్లో రూ. 24 కోట్లతో పనులు చేపట్టారు. ఒకటి రెండు మూడు ఫ్లాట్ ఫార్ములను కలుపుతూ నిర్మిస్తున్న బ్రిడ్జ్, ఏసీ టాయిలెట్స్, మూడు ఫ్లాట్ ఫామ్ లోను కప్పుతో ఏర్పాటు చేసే రూఫ్, మూడు ఫ్లాట్ ఫామ్ లో గ్రానైట్లతో ప్లాట్ఫామ్ పునరుద్ధరణ చేపట్టారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని వ్యాపార కేంద్రంగా ఉన్న తాడేపల్లి గూడెం ఏపీ సిట్, ఉద్యాన విశ్వవిద్యాలయం తచితర విద్యాసంస్థలతో ఎంతో ప్రాధాన్యం సంతరించుకుంది. కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయింపుతో ఈ పనులు మరింత వేగుగా సాగి త్వరలోనే ధైర్వేస్టేషన్ ప్రయాణికులకు స్వాగతం పలరనుంది. స్టేషన్ ముఖ ద్వారం మొత్తం మారిపోనుంది. ఫ్లాం 1 2, 3 లకు ప్రత్యేక వంతెనతో పాటు ఏసీ మోడ్రన్ లాయిరెట్స్, ఫ్లాటాకు గ్రా ఏర్పాటు, 3 ఫ్లాంలో పిల్లర్ల ఏర్పాటు తదితర పనులు చేపట్టనున్నారు.

"PUBLIC RULE" Telugu Daily Printed, Published and owned by ADHIKARI JAGADEESWARARAO, D.No.12-97, Kovela Street, Ramalayam Veedhi, Vaddadi, Anakapalli, Visakhapatnam, Andhrapradesh-531026. Published at D.No.12-97, Kovela Street, Ramalayam Veedhi, Vaddadi, Anakapalli, Visakhapatnam, Andhrapradesh-531026. and Printed at Chaitanya Vaaradhi Printers, Do.No.2-99, Bharinikam, Paravada, Anakapalli, Visakhapatnam-531 021.